ప్రజాశక్తి

Vol. 2, no. 28

(Jan. 31, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 28

(Jan. 31, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4408 · 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 31—1—47 శుక్రవారం [సంచిక 28

దేశాభిమాని ప్రెస్ నుండి వేల రూపాయల దరావతు

[illegible], జనవరి 30

[illegible] కమ్యూనిస్టుపార్టీ ... 'దేశాభిమాని' ... దేశాభిమాని ప్రెస్ ... 3 వేల రూపాయల ధరావతు అడిగారు. ... 4 రోజుల ... దేశాభిమాని ... 4 వేల్లో ధరావత్తు ...

సెంట్రల్ అసెంబ్లీలో ...

[illegible]

ఈ ఆర్డినెన్సు ప్రజాప్రభుత్వానికే కళంకం

కాంగ్రెసు శాసనసభ్యులకు ఓటు స్వాతంత్ర్యం ఇవ్వండి

కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. శ్రీ వైద్యనాధ అయ్యర్ ఖండన

మద్రాసు, జనవరి 29

మద్రాసు శాసనసభా సభ్యులు శ్రీ వైద్యనాధ అయ్యర్ ఈ విధంగా ప్రకటన చేశారు:

మద్రాసు ప్రజారక్షణ ఆర్డినెన్సుగాని, దానిమీద తయారుచేయబడిన మరి బిల్లు, చట్టంగాని స్టాట్యూట్‌లోకి ఎక్కడం నా కెంతమాత్రం సమ్మతంకాదు.

"వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఈ ఆర్డినెన్సు భంగపరుస్తుంది. ఏవిధమైన విచారణ లేకుండా డిటెయిన్ చేయవచ్చు. సామూహిక జరిమానాలు విధించవచ్చు. ప్రెస్ ... విలువలకి, మీటింగ్సులు, ఊరేగింపులు, ఉద్యోగాలు, వ్యాపారం మొదలైనవి నిషేధించడానికి అధికారం ఇస్తుంది. ఇతరుల దేశక్షేమ, అభిప్రాయాల వ్యక్తపరచడం నిషేధిస్తుంది. ఆస్తులు స్వాధీనపరచుకోవచ్చు. ఇవన్నీ గత కాలంలో వచ్చిన ఆర్డినెన్సులలోవున్న అధికారాలే. 1942నాటి 20 వ ఆర్డినెన్సు, 1943నాటి 11 వ ఆర్డినెన్సు, 1944 నాటి 3 వ ఆర్డినెన్సు, భారత రక్షణ చట్టంలోని 26, 41, 56, 58, 59, 75 సెక్షనుల సమిష్టిరూపం అనిచెప్పవచ్చు ఈ కొత్త ఆర్డినెన్సు. ఇంకో విశేషం కూడా ... భారతరక్షణ చట్టాన్నిగాని, అందులో సెక్షనునైనాగాని అమలు జరపాలంటే ... అవసరం ముందుగా "యుద్ధ పరిస్థితులు ఏర్పడ్డాయనీ, భారతదేశ రక్షణ భంగం కలిగే పరిస్థితులున్నాయనీ" ప్రకటన చెయ్యవలసి యుండేది. యుద్ధం ముగిసి 18 నెలలు గడిచింది. ఇలా ఇటువంటి అసాధారణాధికారాలను వినియోగించవలసిన ప్రమాదపరిస్థితులు ఏమి ... మనం ఇంతకాలమూ అసహ్యించు... గతంలోని ఆర్డినెన్సులన్నీ గుదిగుచ్చి ఈ కొత్త ఆర్డినెన్సు తేవలసిన పరిస్థితులు ఇప్పుడు లేనేలేవు. స్వాతంత్ర్యంకోరే ప్రతి ... వ్యక్తికి, ప్రతి కాంగ్రెసువాదికి ఈ విధంగా సంకెల్లు అవమానకరంగా కలిగిస్తాయి. ఇప్పుడిప్పుడే మానుతున్న గాయాన్ని ఇవిమళ్ళీ రేపుతున్నాయి.

"ప్రజాప్రతినిధులసభ సమావేశం కాకముందే ఈ ఆర్డినెన్సు చేయడం ప్రజా ప్రభుత్వానికే కళంకం. ఈ ఆర్డినెన్సును అట్లే వుంచదలంగాని, ఏ బిల్లురూపంలో, మరోరూపంలోనో స్థిరంగా వుంచడం జరిగితే మద్రాసురాష్ట్రానికే తీరనిమచ్చ.

ఏకపక్షంగా విదేశీ ప్రభుత్వం తన ... ప్రమాదం తయారైనా, దానిని రక్షించుకుందుకు చేసిన ఆ ఆర్డినెన్సులను మనం ... గా వ్యతిరేకించామో మరిచామా?

"కాంగ్రెసు మంత్రులు, మద్రాసు శాసన సభలో అధిక సంఖ్యాకులయిన కాంగ్రెసు సభ్యులూ ఈ ఆర్డినెన్సును, ఇదే ... వచ్చే బిల్లులను వ్యతిరేకిస్తారనే నమ్ముతున్నాను. ఇది మన అంతరాత్మకు సంబంధించిన సమస్య. అందుచేత అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు ఈ ఆర్డినెన్సు ... ఈ మాదిరి బిల్లుగాని శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెసు సభ్యులు తమ విశ్వాసం ననుసరించి వోటు చేసేటందుకు తగిన స్వాతంత్ర్యం ఇస్తారని నమ్ముతున్నాను."

కాంగ్రెసు శాసనసభ పార్టీ సమావేశం వాయిదా

మద్రాసు, జనవరి 29

నేటి మధ్యాహ్నం మద్రాసు లెజిస్లేచరు కాంగ్రెసుపార్టీసమావేశం జరుగవలసివుంది. కాని, పార్టీనాయకుడు ప్రకాశంగారు సమావేశాన్ని ఫిబ్రవరి 1 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదావేశారు. ఈ వాయిదా వేసిన వార్తను మౌంట్‌రోడ్‌లోని గవర్నమెంటు బిల్డింగ్సు గవర్నర్ మంత్రివర్గానికి స్వాధీనపరుస్తూ చేసిన విందు సమయంలో కొంతమంది సభ్యులకు మాటవరుసకు చెప్పినట్లు తెలిసింది. దానిపై కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులు కొందరు ప్రధాని విరంతుశ నిర్ణయాన్ని విమర్శించారు.

అసెంబ్లీ పార్టీలో చర్చకు పెట్టకుండానే ఆర్డినెన్సును బిల్లు రూపంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టేస్తారు. అలాంటివే ఇంకా కొన్ని చర్చించవలసివున్నాయి. వాటిపై ఇక్కడున్న పార్టీసభ్యుల అభిప్రాయాలు తెలుసుకునేందుకైనా కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ సమావేశం వాయిదావేయవలదని వైద్యనాధయ్యరు ఎమ్. ఎల్. ఏ. అడిగినట్లు తెలుస్తూంది.

శాసనసభలో చర్చకు వచ్చే ముందే అన్నిటిమీదా వివరంగా చర్చ జరగడానికి అవకాశంవుంటుందని ప్రకాశంగారు చెప్పారట.

మన బంధువు, మన మిత్రుడు

మద్రాసు గవర్నరుకు ప్రధాని అభినందనం

మౌంటురోడ్డులోని ప్రభుత్వ భవనాలను మంత్రివర్గంచేతికి వొప్పచెప్పడం సందర్భంలో విందు జరిగింది.

ఆ విందు సందర్భంలో ప్రధాని గవర్నరు యొక్క యోగ్యతను పొగుడుతూ యిలా అభినందించారు:

"ఇటువంటి మంచి సమయంలో మన రాష్ట్రం వచ్చి రాష్ట్రీయ స్వాతంత్ర్యం అఖండంగా ఆచరణలో కిరీటముకురావడంలో తోడ్పడే అదృష్టం ఆయనకుకాగా లభించింది. రాష్ట్రంలో అధికారంతీసుకున్నవారు రాష్ట్రీయ స్వాతంత్ర్యాన్ని అమోఘంగా సాగిస్తున్నట్లు ప్రపంచానికంతకూ తెలియ చెప్పడానికై ఆయన చాలా కష్టపడి పనిచేస్తూన్నారు"

మా ఇద్దరి సఖ్యతలాంటిది దేశంలో ఎక్కడా లేదు

ప్రకాశంగారికి గవర్నర్ పొగడ్త

మద్రాసు గవర్నరు సర్ ఆర్చిబాల్డునై ప్రధాని అభినందనకు సమాధానం ఇస్తూ ఆయనను చాలా హెచ్చుగా అభినందించారు: "మద్రాసు ప్రధాని మేధావిరి.

"హిందూదేశంలో మరి ఏ రాష్ట్రంలోని గవర్నరూ నావలే మంత్రివర్గంతో ఇం... సుహృదయత్వం కూడుకున్న సుఖ... సత్సంబంధాలు కలిగివున్నాడని ...

"నాకూ ప్రధానికి ఎప్పుడు ... రాలేదు. ఇంత పరమ... గలిగినందుకు నేను ... పొందుతున్నాను."

హెబియస్ కార్పస్ విచారణ వాయిదా

మద్రాసు, జనవరి 29

తమ్ము అనధికారంగా పోలీసులు అరెస్టు చేసారనీ, కోర్టు తమకు రక్షణ నివ్వాలనీ కోరుతూ జనవరి 23 వ అరెస్టు చేయబడిన కమ్యూనిస్టులు 12 మంది మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటీషను పెట్టారు. అదినేడు జస్టిస్ హార్వెల్, బెల్ గార్లముందు విచారణకు వచ్చింది.

అరెస్టు చేయడానికి వుపయోగించిన ఆర్డినెన్సు ప్రకటన ఎప్పుడు జరిగింది అని న్యాయమూర్తికొందరు ప్రశ్నించారు.

ప్రకటన జరిగినా, జరగకపోయినా గవర్నరు సంతకం పెట్టిన నిముషంనుండే ఆర్డినెన్సు అమలులోకి వచ్చినట్లుగా భావించాలని ప్రాసిక్యూషన్ వాదం.

విచారణను 31 వ తేదీ శుక్రవారానికి వాయిదా వేసారు.

సోదాలకు సమ్మెతో గా కార్మికుల సమ్మె

ధూళియా, జనవరి 29

నేడు పోలీసులు ధూళియాలోని కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై దాడిచేసి సోదాచేశారు. ఒక మరాఠా కరపత్రంకోసం ఈ దాడి చేసినట్లు తెలుస్తూంది. ఈ వార్తతెలియగానే ధూలియాలోని కార్మికులు సమ్మె చేశారు. 3 వేలమంది సోదా జరుగుతూన్నంతసేపూ ఆఫీసుఎదుట ప్రదర్శనం జరిపారు. తర్వాత పెద్ద వూరేగింపుగావెళ్ళి మీటింగు జరుపుకున్నారు.

నా రికార్డు వొప్పచెప్పండి

కామ్రేడ్ డాంగే దరఖాస్తు

బొంబాయి, జనవరి 29

బొంబాయి శాసనసభలోని కమ్యూనిస్టు సభ్యులయిన కామ్రేడ్ ఎస్. ఏ. డాంగే నేడు చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటువద్ద తన ఇంటి నుండి పోలీసులు తీసుకుపోయిన రికార్డును వప్పచెప్పాలని దరఖాస్తు పెట్టారు.

పోలీసువారు సోదాలు జరపడానికి కారణంగా చెప్పిన 'అవతేషన్ [illegible]' అనే గ్రంధానికీ, తమయింటినుండి తీసుకుపోయిన రికార్డుకూ సంబంధమేలేదని ఆయన వ్రాసారు.

సోషలిస్టులపై దాడికి నిరసన

పూనా, జనవరి 27

పూనా సోషలిస్టు ఆఫీసుపై స్వతంత్ర దినంనాడు జరిగిన పోలీసు దాడిని మహారాష్ట్ర సోషలిస్టు నాయకులు యస్. యం. జోషీ, గోరేగార్లు నిరసిస్తున్నారు. "రాబోవు విప్లవంలో ప్రజలవైపు నిలబడి పోరాడుతామని ప్రతిన బూనుతున్నాం" అని అన్నారు.

బ్రిటిష్ శ్వేతపత్రంమీద బర్మా ప్రముఖుల దృక్పధం

లండన్, జనవరి 29

నేడు లండన్‌లో పత్రికా విలేఖరుల సభలో మాట్లాడుతూ జనరల్ ఆంగ్‌సాన్ ఇట్లా చెప్పారు:

"మే నెల ప్రాంతంలో మా రాజ్యాంగ సభ సమావేశం అవుతుంది. కాని, స్వాతంత్ర్యం మాకు లభించనేలేదు. స్వాతంత్ర్యానికి పునాదిమాత్రం ఏర్పడింది. రాజ్యాంగసభ సర్వస్వతంత్రంగా, ఏ దేశీ, లేనిదీ మాకు గల బలంమీద ఆధారపడివుంటుంది. రాజ్యాంగ సభ బ్రిటిష్ సామ్రాజ్యంలోంచి విడిపోవాలని తీర్మానించడం జరిగితే, దానిని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించవలసి యుంటుందనే విషయం మా సిద్ధాంతంలో లేదు. బ్రిటిషు ప్రభుత్వం, బర్మాలోని వారి కాబేదార్లూ మాకు అడ్డం రాకుంటే త్వరలోనే బర్మాను విముక్తపరచగలం. రాజ్యాంగసభ కూడిన 6 నెలలలో రాజ్యాంగం తయారుచేయగలం."

బర్మా కోరికలకు శ్వేతపత్రం సమాధానం కాదు

రంగూన్, జనవరి 29

మాజీ బర్మా ప్రధాని డాక్టర్ బామా బ్రిటిష్ శ్వేతపత్రంమీద యీ విధంగా చెప్పారు:

"బర్మా ప్రజల కోరికలకు, శ్వేతపత్రంలోని విషయాలకూ ఏమీ పోలికలేదు. బర్మా స్వాతంత్ర్యాన్నిగురించి అందులో ఒక్క సూచనకూడా లేదు. 1935 రాజ్యాంగం గురించి బర్మా ప్రజలు ఎంత తీవ్రంగా వ్యతిరేకత చూపారో అంత నామస్తూ, అసలు విషయాలను దాటేస్తూవుంది ఆశ్వేతపత్రం. సరిహద్దు ప్రాంతాల విషయమై ఆ ప్రకటనలోని సూచనలు బర్మా స్వాతంత్ర్యానికీ, జాతీయైక్యతకూ చాలా ప్రమాదకరంగావున్నాయి. సూడాన్‌ను ఈజిప్టునుండి, ఇండియానుండి పాకిస్థాన్‌ను, వీట్‌నామ్‌నుండి కొచిన్‌చైనాను, యూదు పాలస్టయిన్, అరబ్బు పాలస్టయిన్ నుండి విడదీయడం ఏలా అంగీకరించజాలరో సరిహద్దు ప్రాంతాలను బర్మానుండి విడదీయడంకూడా అలాగే అంగీకరించలేము. ఏ నెపం చూపించినా జాతీయైక్యతను భంగపరచడం అంగీకరించము."

కొండతప్పి ... పట్టిన ...

అంటీఫాసి... పెద్ద జాతీయ... [illegible]

బర్మాకు స్వాతంత్ర్యం వస్తేనేగాని ... చూపించబడిన ప్రజాసామ్యం ... తంతో సంతృప్తి పడతారా? ...

బర్మాను మనం విడిచిపెట్టడంలేదు

చర్చిల్‌కు అట్లీ హామీ

లండన్, జనవరి 29

కామన్సుసభలో ప్రధాని అట్లీ శ్వేతపత్రం ప్రకటించిన పిమ్మట ప్రతిపక్షనాయకుడు విన్‌స్టన్ చర్చిల్ యీవిధంగా ప్రశ్నించారు.

"బర్మా పునర్నిర్మాణానికై ధనంవెచ్చించి అక్కడినుంచి వైదొలగుతున్నామని ఈ ప్రకటన అర్థమా? లేక మీకూ మాకూ ... అని చెప్పి వెళ్ళిపోతున్నామని అర్థమా?"

అట్లీ: మనం వెళ్ళిపోతున్నామని ఈ ప్రకటన అర్థంకాదు, భావికో కామన్‌వెల్తులో వుండడమో, వైదొలగడమో నిర్ణయించుకో గల అధికారం బర్మాకు కలదని ... అంతేగాని. బర్మా, బ్రిటను ... నిర్ణయంలేదు.

"రెండవది ఆర్థికసమస్య. బర్మా పునర్నిర్మాణానికి వడ్డీలేకుండా కొంత ఋణం, ఇతర విధంగా కొంతఋణం ఇవ్వడానికి ఇంతకు పూర్వపు ప్రభుత్వం (చర్చిల్ ప్రభుత్వం) ఈ ప్రభుత్వం ... యిచ్చాయి. ఆ ప్రకారమే ఈ ప్రభుత్వం ... న్నది.

చర్చిల్—కామన్ వెల్తులోనేమి, బ్రిటిష్ సామ్రాజ్యంలోనేమి బర్మా వుండగండో, లేదో తెలియకుండానే మనము బర్మాకై ధనం వెచ్చిస్తామన్నమాట.

అట్లీ—అంతే, ప్రస్తుతం బర్మా కామన్‌వెల్తులో వున్నదని మీరు జ్ఞాపకం వుంచుకోవాలి భావినిర్ణయాలతో నిమిత్తంలేకుండా బర్మాకు సహాయపడడం పూర్తిగా న్యాయం.

చర్చిల్—నా ప్రశ్నకు మీరు యిచ్చేసమాధానం మనం ముందుగా బర్మాకు ధనంయిచ్చి, పిమ్మట వైదొలగడం అనేనా?

అట్లీ — చర్చిల్‌కు తర్కశాస్త్రంలో గల ప్రతిభ అయన్ని విడిచి వెళ్ళిపోయినట్లుంది.

బర్మా కమ్యూనిస్టులపై ... దాడి

ప్రజాశక్తి
1947 జనవరి 31 : శుక్రవారం

కాంగ్రెస్‌శాసనసభ్యుల కర్తవ్యం

'ప్రజారక్షణ' కంటూ మద్రాసు గవర్నర్ ప్రకటించిన ఆర్డినెన్సును ఆంధ్రదేశమంతా నిరసన తెలియజేసింది. పౌరస్వత్వ హక్కు లన్నిటినీ భక్షించే ఈ నిరంకుశ ఆర్డినెన్సును స్వాతంత్ర్యప్రియు లెవ్వరూ సహించుట లేదు. పార్టీ విభేదాలతోగాని, అభిప్రాయ భేదాలతోగాని నిమిత్తం లేకుండా పలువురు ప్రముఖ వ్యక్తులు ఈ ఆర్డినెన్సును నిశితంగా ...

ప్రజాశక్తి ఫండు ట్రస్టు కమిటీ రిపోర్టు

బెజవాడ, జనవరి 16

16-1-47 వ తేదీన ప్రజాశక్తి ఫండు ట్రస్టుకమిటీ మీటింగులో మేనేజింగు ట్రస్టీ యిచ్చిన యీ రిపోర్టును ట్రస్టుకమిటీ ఆమోదించింది.

ట్రస్టు 1945 జూలై 6 వ తేదీన యీ క్రింది ఆస్తులతో ప్రారంభమయింది:

ప్రెస్ (మెషినరీ వగైరా) 9,314- 5- 6

పబ్లిషింగ్ హౌస్ (పేపరు, పుస్తకముల స్టాకు వగైరా) 33,825-13- 0

ప్రజాశక్తి వారపత్రిక ...

ఇవికాక, వివిధ ఆఫీసులకు పనికివచ్చు బిల్డింగ్సు కట్టుటకు స్థలము మొగల్రాజపురములో రు. 68, 262-12-6 కొనబడినది. బిల్డింగు మెటీరియల్సు సరిగా దొరికే పరిస్థితి లేకపోవుట చేతను, ప్రత్యేక ఫండు లేక పోవుటచేతను యింతవరకు బిల్డింగ్సు కట్టుట మొదలుపెట్టలేదు. ఆఫీసులో పనిచేయు సిబ్బంది నివసించుటకు వుపయోగపడుటకు యింట్లు 17, 409-9-9 ఖర్చు చేసి నిర్మించాము.

ప్రస్తుతమున్న ఆఫీసుల శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావుగారి స్థలములో నున్న వుగాకు బారన్సులో వున్నాయి. అద్దెలేకుండా తాత్కాలికంగా యిచ్చినందుకు వారి నభినందిస్తున్నాము. ఈ స్థలములోని బారన్సు వగైరా బాగుచేయించి ఆఫీసుల పెట్టుటకు అనువుగావుండునట్లు నిర్మించుటకు రు 17,807-0-0 ఖర్చుచేయనైనది.

ఇంతేకాకుండా ట్రస్టు లోగడ ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీకివున్న అప్పులో రు 30,300 వరకు తీర్చగలిగినది.

మొత్తం అన్ని డిపార్టుమెంటులను తీసుకొన్నపుడు యీ సంవత్సరములో (1945 జూలై నుండి 1946 జూన్ వరకు) రు 2000 వరకు నష్టము వచ్చినది.

ట్రస్టు ఆశయాలను నెరవేర్చుటలో యింతవరకు చాల విజయవంతముగా పని చేశాం. ఈ అభివృద్ధికంతకు కారణము ఆంధ్ర ప్రజల సహాయమే ...

తెలంగాణకు జెంషెడ్పూరు ఆంధ్రుల సహాయం

జెంషెడ్పూరు, జనవరి 21

... శ్రీ వల్లూరి. వి. ఆర్. నాయుడుగారు హైదరాబాదులో ప్రజల దురవస్థలనుగురించి ఉపన్యసించుచూ తెలంగాణాప్రజలకు సహాయ పడవలసిందిగా కోరారు. సభలోనే తెలంగాణా నిధికి 150 రూ. వసూలైంది.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించీ, తెలంగాణా ప్రజల కష్టములను గురించీ, జాతీయ నాయకులతో సంప్రతించడానికి శ్రీ వల్లూరి. వి. ఆర్. నాయుడుగారిని ఢిల్లీ పంపించడానికి సభవారు నిర్ణయించారు.

తెలంగాణా ప్రజల వీరోచిత పోరాటానికి తమ జోహారు లర్పించుచూ నైజాం దురంతాల్ని తీవ్రంగా ఖండించుచూ తీర్మానించారు.

ఆహారకమిటీలో కులతత్వం

నంద్యాల కాంగ్రెసువాదుల అనుచితపాత్ర

నంద్యాల, జనవరి 21

నంద్యాల్ ఫుడ్‌కమిటీ ఛైర్మెన్‌గా 4 నెలల క్రితం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినటువంటి కామ్రేడ్ కోటి నరసింహులుగారిని తొలగించుటకు, ఇక్కడి కాంగ్రెస్‌వాదులు కొంతమంది ...

... ఎలెక్షన్‌రోజున వారు కనబరచిన బ్రాహ్మణ, బ్రాహ్మణేతర విభేద విధానమును వారి స్వార్థపరత్వములను ఒక్కొక్కటిగా వెల్లడించుచూ, ఫుడ్‌కమిటీల నిర్మాణములో గౌ॥ ప్రధాని ప్రకాశంగారి ప్రకటనలుకూడా వీరు మంటగలిపారనియు, రాబోవు మ్యునిసిపల్ ఎలెక్షనులకు ఇది వారువేయు నాంది అనియు తెల్పిరి. కొన్ని తీర్మానములతో సభ ముగించబడినది.

షేర్లుకట్టనందుకు బియ్యపు రేషన్ ఆపివేశారు

... జనవరి ...

చెందుర్తిగ్రామంలో రైతు-కూలీల విజయం

చెందుర్తి, జనవరి 25

కొంత జమీందారు చెందుర్తి గ్రామానికి అనుకొనివున్న 900 యకరాల ... అమ్మివేయ. రైతులు దీనిని వ్యతిరేకించడం "ప్రజాశక్తి" పాఠకులకు తెలిసినదే.

... హరిజనులకు యిండ్ల స్థలములు ... ఇస్తాను, గుడ్డి గోపురాలు కట్టి యిస్తానని ... రైతు-కూలీలు జమీందారు మోసపుమాటలకు సరియైన జవాబుచెప్పారు. ...

జామి ఆహారకమిటీ సభ్యుల అక్రమాలు

జామి, జనవరి 22

జామిగ్రామ ఆహారకమిటీకి కోఆపరేటివ్ స్టోర్సు యిచ్చియున్నారు. నాటినుండియు బట్టల పంపకములోను, పంటల అంచనాల లోనూ కమిటీసభ్యులుచేయు అన్యాయములు నానాటికీ మించిపోవుచున్నవి.

పంటల అంచనాలు చాల పక్షపాతంగా వేశారు. ఈ విషయం గ్రామస్తులు కొందరు జిల్లా అధికారులకు వ్రాసుకొన్నారు. కాని, జిల్లా అధికారులు యింతవరకు ఎట్టిచర్యా తీసికోనియుండలేదు.

కొంతమంది సభ్యులు పంచదార, బట్టలు హెచ్చు గుంజుకొనే తలంపుతో తమ కుటుంబ జనసంఖ్య రెట్టింపుకు పెంచుకున్నట్లు తెలుస్తోంది.

కొల్లేరు రైతులపై భూస్వాముల దౌర్జన్యం

ప్రభుత్వానికి రైతుసంఘ రాయబారం

... జనవరి 23

రేషన్ షాపుల్లో బియ్యం లేవు

జామి, జనవరి 22

ప్రజాసేవకులను నిర్బంధించడం కాంగ్రెసు మంత్రులకు తగదు

పలువురు కాంగ్రెసువాదుల అసమ్మతి

కోపల్లె, జనవరి 27

భీమవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు దంతులూరి కృష్ణమరాజుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

... ఇటువంటి ఆర్డినెన్సులు ప్రజాస్వామిక పద్ధతులకు విరుద్ధమని, ప్రపంచమునకు చాటినాము. ఏ పద్ధతులు ప్రజాస్వామిక సూత్రములకు విరుద్ధమని చాటినామో, ఆ పద్ధతులు మన మంత్రులు ప్రభుత్వములో వుంటగా అమలుజరుగుట చాల విచారించదగ్గ విషయమేగాకుండా, చాలా బాధాకరమైన విషయంకూడాను. ... ఈ రోజున ప్రజలు కోరేది ఆర్డినెన్సులు, అరెస్టులు, నిషేధాజ్ఞలు కాదు... వాటికొరకు ఆతురత పడుచున్నారు. ప్రజల కోర్కెలు తీర్చుటే మన ప్రధాన కర్తవ్యం. ఆర్డినెన్సును రద్దు చేసి, అరెస్టు చేయబడ్డవారిని యెట్టి షరతులు లేకుండా విడుదల చేయవలసినదిగా ప్రభుత్వమును కోరుచున్నాను.

కాంగ్రెసువాదులను ఆశ్చర్యపర్చింది

విద్యార్థి కాంగ్రెసునాయకుని ఖండన

నెల్లూరు, జనవరి 27

మద్రాసు గవర్నరు, మనప్రధాని ఢిల్లీలో వున్నప్పుడు - శాసన సభ్యుల అంగీకారం పొందకుండా నిరంకుశంగా పౌరసత్వ హక్కులను భక్షించే ఆర్డినెన్సును జారీ చేయడం చాలా ఆశ్చర్యకరంగావుంది. ...

1942 వ సంవత్సరములో బ్రిటిష్ ప్రభుత్వం మన కాంగ్రెసు నాయకులను అరెస్టు చేయడంవలన కాంగ్రెసు ఉద్యమాన్ని ఏమాత్రం అణచలేకపోయిందనే విషయం అందరికి తెలిసినదే. ...

ప్రజామంత్రివర్గమని నిరూపించుకోవాలి

భీమవరం తాలూకా యువజన కాంగ్రెసు నాయకుల ప్రకటన

చెరుకుమిల్లి, జనవరి 27

భీమవరం తాలూకా యువజన కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు కలిదిండి సీతారామరాజు, గ్రామ యువజన కాంగ్రెసు కార్యదర్శి కలిదిండి సూర్యనారాయణరాజు, కార్యవర్గ సభ్యులు పెన్మెత్స వేణుగోపాలరాజు, దాట్ల సుబ్బరాజు, దాట్ల మంగరాజుగార్లు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

మన రాష్ట్రములో ప్రజామంత్రివర్గం వుండగా శాంతిరక్షణనే పేరుతో క్రొత్త ఆర్డినెన్సులు పెట్టి దేశస్వాతంత్ర్యం కొరకు ...

బెజవాడ కాంగ్రెసువాది కొండిబోయిన సత్యనారాయణ రాజుగారి ఖండన

బెజవాడ, జనవరి 30

మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు పాలనయే జాతీయ ప్రభుత్వం చేయవలసిన పనికాదు. ప్రకాశం మంత్రివర్గం బ్రిటిష్ ఆర్డినెన్సుకు కరణ్యం కావడం శోచనీయం. రాజకీయాలతో యెట్టి అభిప్రాయభేదాలున్నప్పటికి వాక్స్వాతంత్ర్య పత్రికా స్వాతంత్ర్యాలను అరికట్టే ఆర్డినెన్సుల పాలనను స్వాతంత్ర్యప్రియులందరు ప్రతిఘటించాలి.

గారపాడు కాంగ్రెసువాది పోతినేని వెంకటేశ్వరరావు గారి ప్రకటన

గారపాడు, జనవరి 29

ప్రజాస్వామిక సూత్రాలను మంటకలపడం తగదు

రాష్ట్రమంతటా నిరసన సభలు, తీర్మానాలు

కాంగ్రెసు ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్బంధ విధానంపట్ల తమ అసమ్మతి వెల్లడిస్తూ పలుచోట్ల ప్రముఖులు ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్రం నలుమూలలా పట్టణాల్లో, గ్రామాల్లో లక్షలాదిగా రైతులు, కూలీలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మధ్యతరగతివారు ప్రదర్శనాలలో, సభలలోపాల్గొని ఐక్యకంఠంతో ఆర్డినెన్సును వ్యతిరేకిస్తున్న వార్తలు విరివిగా మాకు చేరుతున్నాయి.

స్థలాభావంచేత అన్నీ క్లుప్తీకరించి ప్రకటిస్తున్నాం. ...

కృష్ణా జిల్లా

... రేపల్లె, చీరాల, పిడమర్రు, కొల్లిపర, దావులూరు, రావెర్ల, తాడికొండ, గుడివాడ, కొల్లూరు, క్రాప, పొన్నెకల్లు, దయవారపాడు, భట్లాభానుడుపాలెం, కాకుమాను.

పశ్చిమగోదావరి జిల్లా

పడమరవిప్పర్రు, పెంగుటూరు, తిమ్మారు, ముగండ, దిగమర్రు, భిట్టపరం, పెదమామిడిపల్లి, నరసింహారావుపేట, వెంప, పడమటిపాలెం, కరగోలిమిల్లి, పండిత విల్లూరు.

తూర్పుగోదావరి జిల్లా

నవాబుపేట, పెనికేరు, కలవచెర్ల, చింతలూరు, పెనికిళ్ళ, పిపరిళ్ళ, సందిపూడి, వెదురుమూడి, అంగర, పాకి, యండగండి,

నెల్లూరుజిల్లా

యల్లయపాలెం, పూటుకూరు, ఆత్మకూరు, వావిలి, వెంకటగిరి, కొత్తమాంపల్లి, ...

చిత్తూరుజిల్లా

పుంగనూరు.

విశాఖపట్టణంజిల్లా

విజయనగరం, వాల్తేరు, ...

కడప జిల్లా

పెద్దపసుపుల, దొమ్మరనంద్యాల, కొత్తపల్లె, కొత్తపల్లి, దేవగుడి, అమ్మంపరుగు, పోదిలేరుగుహ.

అనంతపురం జిల్లా

కల్యాణదుర్గం. ఉరవకొండ.

పౌరసత్వాలన్నిటిపై ప్రబలమైన దాడి

గుంటూరు విద్యాధికుల అసమ్మతి ప్రకటన

గుంటూరు, జనవరి 30

మద్రాసు ప్రభుత్వం ఇటీవల జారీచేసిన "ప్రజారక్షణ ఆర్డినెన్సు" ప్రజల పౌరసత్వాలన్నిటిపైన ఒక ప్రబలమైనదాడి. విశేషాధికారాలు యెగ్జిక్యూటివుకే సంక్రమించాయి. యెగ్జిక్యూటివు నిర్ణయానికే వ్యక్తిస్వాతంత్ర్యము, సంస్థల స్వాతంత్ర్యం వదలివేయబడ్డాయి. ...

యస్. వి యల్. నరసింహం, బి. ఏ. బి. యల్, కొమ్మారెడ్డి వెంకటరెడ్డి, బి. ఏ బి. యల్, బి. సోమయాజులు, ...

అనుచితము—అసమంజసము

రాడికల్‌పార్టీ నాయకుని ప్రకటన

గుంటూరు, జనవరి 28

హిందీ ప్రేమీమండలి అధ్యక్షుని ఖండన

వెంకటగిరి, జనవరి 28

వీట్-నామ్ పౌరులపై ఫ్రెంచి విమానదాడులు

హాంగ్‌కాంగ్, జనవరి 29

వీట్-నామ్ ప్రజాసామాన్యంమీదకూడా ఫ్రెంచి విమానాలు బాంబులను, మరియితరములను ప్రయోగిస్తున్నాయని వీట్-నామ్ రేడియో ఈవేళ వెల్లడి చేసింది. [illegible] అనే గ్రామాల [illegible] బాంబులు కురిపించా[illegible] నదిపైని కాందిశీకుల [illegible] పడవలను ఫ్రెంచి విమానాలు ముంచాయని, హానోయికి ఉత్తరాన [illegible] సోనటాక్ నగరంలో [illegible] కాందిశీకులపైని బాంబులను, మర[illegible] ఉపయోగించాయనీ వీట్-నామ్ రేడియో వివరించింది.

సంఘటన కార్యదర్శి) అధికసంఖ్యాక వోటులతో ఎన్నుకోబడ్డారు. ఎన్నికల సమయంలో శాసనసభలోని మొత్తం 44 సభ్యుల్లో 43 మంది హాజరయారు. వీరిలో పైవ్యక్తికి [illegible] 32 వోట్లు వచ్చాయి.

ఫ్రెంచి ఇండియా మాజీ గవర్నరు [illegible] ఫ్రెంచి సోషలిస్టుపార్టీ ప్రముఖుడూ, గవర్నరుకు మాజీ కార్యదర్శి అయిన హెన్రీ [illegible], పారిస్‌లో ఒక ప్రొఫెసరయిన [illegible] పార్టీ నాయకుడయిన [illegible] పోటీ చేశారు. [illegible] 11 వోట్లు వచ్చాయి. మిగిలినవారి [illegible] వోటు కూడా రాలేదు.

స్వాతంత్ర్య పోరాటం కొచ్చిన్ చైనాకు వ్యాపించింది

పారిస్, జనవరి 29

వీట్-నామ్ స్వాతంత్ర్యపోరాటం కొచ్చిన్ చైనాకూడా వ్యాపించిందని సైగాన్‌నుంచి [illegible]వచ్చాయి. కొచ్చిన్ చైనాను వీట్-నామ్ రిపబ్లిక్కుతో చేర్చుకుంటా మేమని స్వాతంత్ర్యరాజ్యంగా ప్రకటించి తమ [illegible] ఫ్రెంచి సామ్రాజ్య[illegible] ఇప్పుడా రాష్ట్రంలో కూడా [illegible] ప్రదేశాల్లో ప్రజలు ఫ్రెంచివారిపై మరుదాడులు ప్రారంభించారు.

వీట్-నామ్ పట్ల సోషలిస్టుల సానుభూతి

కిరాచీ, జనవరి 29

సింధు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కాన్ఫరెన్సు జనవరి 26, 27 తేదీలలో జరిగింది. [illegible] వీట్-నామ్ ప్రజల సభినందిం[illegible] ఫ్రెంచిదురాక్రమణను ఖండించుతూ [illegible] చేశారు. ఇండియా ప్రభుత్వం [illegible] ఫ్రెంచి దురాక్రమణదారుడను [illegible]గూడా కోరారు.

దేశంలోని కార్మికోద్యమాలపట్ల తమ సానుభూతిని ప్రకటిస్తూ, వారి రక్షణకై [illegible] త్వరలో విడుదలచేయవలసిందని [illegible]. మహాసభకు ప్రముఖ [illegible] నాయకుడు మున్షీ అహమ్మద్ [illegible] అధ్యక్షత వహించారు.

వీట్-నామ్‌కు సిలోన్ వలంటీర్లు

కొలంబో, జనవరి 29

"వీట్-నామ్ స్వాతంత్ర్య పోరాటానికి [illegible] సిలోన్‌నుంచి వలంటీర్‌[illegible] దయలుదేరుతుంది." అని సిలోన్ [illegible] కార్యదర్శి తెలిపారు. [illegible] ఏర్పాటును గురించి ఇండియాలోని వీట్-నామ్‌ప్రతినిధి మాం[illegible] తో మాట్లా[illegible] 'వీట్-నామ్ [illegible] వలంటీర్[illegible] ఇప్పటికి [illegible] చేరారు. ఇంకా చాలా [illegible] పేరిస్తున్నారు.

సిలోన్ సామ సమాజపార్టీ (మార్క్[illegible] అనుబంధసంస్థ) వీట్-నామ్‌పట్ల సానుభూతి తెలుపుతూ, ఫ్రెంచి [illegible] బహిష్కరించవలసిందని కొలంబో [illegible] కార్మికులను కోరుతూ మొన్న [illegible] తీర్మానం చేసింది.

ఫ్రెంచి కౌన్సిలుకు ఫ్రెంచి ఇండియా ప్రతినిధులు

పుదుచ్చేరి, జనవరి 26

ఫ్రెంచి ఇండియా శాసనసభ ఫ్రెంచి [illegible] (పై శాసనసభ)కు ఇద్దరు ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు. ప్రజాపక్ష సంఘటన [illegible] అభ్యర్థులుగా నిలబెట్టిన వి. సుబ్బయ్య (ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి), [illegible]స్వామిపిళ్లై (కరైకల్ ప్రజాపక్ష

చైనాలో మధ్యవర్తిత్వ నాటకాన్ని ముగించు తున్నామని అమెరికా

వాషింగ్టన్, జనవరి 29

"చైనా కొమింటాంగు కమ్యూనిస్టు [illegible] మధ్యవర్తిత్వ్యం మానుకుం[illegible]" అని అమెరికా విదేశాంగశాఖ ఈవేళ ప్రకటించారు. కొమింటాంగు కమ్యూనిస్టుపార్టీలకు రాజీ [illegible] అమెరికా ప్రతినిధిసంఘం [illegible] కూడా అమెరికా [illegible] చైనాలో [illegible].

కొమింటాంగుపార్టీ [illegible] అమెరికా ప్రభుత్వ[illegible] ట్రూమన్ [illegible] ప్రకటించారు. [illegible] కొమింటాంగు సేనలకు అమెరికా ఆయుధసహాయం, మిలటరీ శిక్షణ [illegible] సాగింది. అంతిమ సిద్ధాంతా[illegible] యుద్ధరంగంలోనే తేల్చుకుంటామని కొమింటాంగు ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ పరిస్థితుల్లో అమెరికా మధ్యవర్తిత్వ నాటకాన్ని ముగించడంలో వింతేమిలేదు.

సయాంలోని చైనా సంస్థల అందోళన

బాంగ్‌కాక్, జనవరి 28

[illegible] 1946 జనవరి 18న జరిగి[illegible] కొమింటాంగుపార్టీ మొన్న [illegible] చైనా ప్రజల [illegible] చైనా ప్రజలంది [illegible] టెలిగ్రాము [illegible]ంది.

జనవరి 18న జరిగిన సంధివి అమలు జరిపి, అనాటిస్థానంకు కొమింటాంగు సేనలను మరలించాలనీ, మొన్నటి రాజ్యాంగ [illegible] చైనా కమ్యూనిస్టుపార్టీ [illegible] కోరింది. [illegible] కొరకు [illegible] ఆంతర్యుద్ధాన్ని కొ[illegible]సాగిస్తున్నా[illegible].

శాంతి ఒడంబడికలపై మాలటోవ్ సంతకాలు

లండన్, జనవరి 30

ఇటలీ, రుమేనియా, బల్గేరియా, ఫిన్లండు లతో శాంతిఒడంబడికలపై రష్యా తరఫున మాలొటావ్ నిన్న సంతకాలు పెట్టారని మాస్కోరేడియో ప్రకటించింది.

ఫిబ్రవరి 10వ తేదీని పారిస్‌లో వీటిమీద పై అయిదుదేశాల ప్రతినిధులు సంతకాలు పెడతారు.

రష్యా వ్యతిరేకతను నిరసిస్తూ సుప్రసిద్ధ విలేఖరి రాజీనామా

లండన్, జనవరి 28

'న్యూస్ క్రానికల్' అనే ప్రముఖ బ్రిటిష్ పత్రిక అనుసరిస్తూన్న రష్యా వ్యతిరేక ధోరణిపట్ల నిరసన తెలుపుతూ, ఆ పత్రిక ప్రధాన విలేఖరి అయిన పాల్ విన్టర్టన్ రాజీనామా యిచ్చారు.

'న్యూస్ క్రానికల్' యొక్క ముఖ్య విదేశీ విలేఖరిగానూ, సంపాదకీయ [illegible]గానూ 14 ఏళ్లనుంచి పని చేస్తున్నారు. మొన్నటి యుద్ధంలో [illegible] మాస్కో విలేఖరిగా ఉన్నారు. ఇంగ్లీషు పత్రికా విలేఖరుల్లో ముఖ్యమైనవారిలో ఒకరని పేరుపొందారు.

తన రాజీనామా పత్రంలో పాల్ విన్టర్టన్ ఇలా రాశారు. "కొన్నాళ్ళనుంచి ఈ పత్రిక రష్యాకు సంబంధించిన వార్తలను ఎంచడంలోనూ, సంపాదకీయాలు, వ్యాసాలు రాయడంలోనూ రష్యాపట్ల కనబరుస్తున్న [illegible] నేను లేకి [illegible] వస్తూంది. ఈ అభిప్రాయ భేదాన్ని సరిపుచ్చుకోవడం [illegible] అసాధ్యమని గుర్తించాను."

బ్రిటిష్ విధానం ఆంగ్లో-సోవియట్ సంధికి భిన్నంగా వుందని సోవియటు వార్తాసంస్థ ప్రకటన

లండన్, జనవరి 28

సోవియట్‌పట్ల బ్రిటిష్‌[illegible] ఆంగ్లో-సోవియట్ పరస్పర సహకార [illegible] అనుగుణ్యంగా లేదని సోవియట్ వార్తాసంస్థ "టాస్" వ్యాఖ్యానించింది. దీనిని మాస్కో రేడియో ప్రసారించింది.

స్టాలిన్-బెవిన్‌లకు మొన్న జరిగిన [illegible] ఉత్తరప్రత్యుత్తరాలపై విదేశ పత్రికావిమర్శ [illegible] "టాస్" ఇలాఅంది.

"ఈ పరస్పర సహకార ఒడంబడికకు [illegible] బ్రిటన్-అమెరికాతో ముఖా[illegible] ఉన్నాయి. కాగినం [illegible] ఈ ఒడంబడిక వుండడంకాదు ప్రధానం. అందుకు సంబంధించి ఆచరణ ఎలావున్నాయి అన్నదే ముఖ్యం," అని "టాస్" తెలిపింది.

బెజవాడ విద్యార్థుల అఖండ విజయం

బెజవాడ, జనవరి 27

బెజవాడ హిందూహైస్కూలు విద్యార్థులు [illegible] 11 మందిని పరీక్షకు [illegible] హెడ్మాస్టరుగారికి [illegible] రాయి[illegible] హెడ్మాస్టరుగారు [illegible] యీనెల 10వ తేదీనుంచి సమ్మె [illegible] సాగింది. హెడ్మాస్టరు పోలీసులను తీసుకొచ్చి విద్యార్థులను బెదిరించాలని [illegible] సమ్మెవిఫలం [illegible] సాగింది.

విద్యార్థులయొక్క ఈ సంఘటిత శక్తికి హెడ్మాస్టరు లొంగివచ్చి, యిదివరలో తనకు అధికారము లేదని బుకాయించినా, తిరిగి వారందరిని పరీక్షకు పంపిస్తానని వ్రాతమూలకంగా 27వ తేదీన తెలియజేసారు. [illegible] ఫెడరేషన్ వుండదనియు, సమ్మెకాలంలో [illegible] అందరకూ వచేటట్లు హామీ [illegible]చ్చారు. దానిపై సమ్మెను విద్యార్థి ఫెడరేషన్ విరమిస్తూ ప్రకటన గావించినమీదట విద్యార్థులంతా క్లాసులకు హాజరయారు.

బెంగాలులో కూడా లీగు పౌరసత్వహక్కులకైపోరాడాలి

కలకత్తా కార్పొరేషన్‌లో లాహిరీ సూటిప్రశ్న

కలకత్తా, జనవరి 29

నేను కలకత్తా కార్పొరేషను మీటింగులో లీగ్‌పై పంజాబు ప్రభుత్వపు దాడిని ఖండిస్తూ ఒక ముస్లింలీగ్ సభ్యుడు తెచ్చిన అడ్జర్న్మెంటు తీర్మానంపై వోటింగులో కమ్యూనిస్టు సభ్యుడు కామ్రేడ్ లాహిరీ తటస్థంగా వుండి పోయారు. తీర్మానం వీగిపోయింది.

కామ్రేడ్ లాహిరీ సభలో లీగ్ సభ్యులకు ఒక సూటిప్రశ్న వేసారు. పంజాబ్‌లో పౌరసత్వపు హక్కుల విషయమై చూపుతున్న ఆసక్తి, శ్రద్ధ కలకత్తాలో కూడా చూపుతున్నామని స్పష్టంగా చెప్పగలరాయని [illegible]. పంజాబులోవలెనే కలకత్తాలో కూడా పౌరసత్వహక్కుల రక్షణకై ముస్లింలీగ్ సభ్యులు శ్రద్ధచూపించాలనీ, పంజాబు ప్రభుత్వముయొక్క చర్య ఖండించదగినదేననీ చెప్పారు.

స్వతంత్ర సిలోన్ నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీపిలుపు

కొలంబో, జనవరి 27

సిలోన్‌ను స్వతంత్ర ప్రజాతంత్ర రిపబ్లిక్‌గా [illegible] స్వాతంత్ర్య[illegible] సిలోన్ కమ్యూనిస్టుపార్టీ [illegible] ప్రకటించింది.

ఈ సంస్థ దేశంలోని ఆర్థిక దుస్థితిని తొలగించడానికి కృషి చేయాలనీ, బ్రిటిష్ సామ్రాజ్య ప్రభుత్వాన్ని ఎదుర్కొని పోరాడాలనీ కోరింది.

ఈ ఆశయాలతో, రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ తీర్మానించింది. పార్టీ బలహీనంగా వున్నచోట్ల స్వంత అభ్యర్థులను నిలబెట్టడానికి, భారతీయులు మెజారిటీగా లేనిచోట్ల యునైటెడ్ నేషనలిస్టుపార్టీ అభ్యర్థుల్ని బలపరచడానికి పార్టీ నిర్ణయించింది.

భారతీయులు మెజారిటీగావున్న ప్రదేశాల్లో సిలోన్ భారతీయ కాంగ్రెసు అభ్యర్థుల్ని బలపరచి, సిలోన్ పౌరసత్వ హక్కులకోసం భారతీయులు సాగిస్తున్న పోరాటంతో ఏకీ[illegible] నిర్ణయించుకున్నారు.

"రాబోయే ఎన్నికలను అతివాద మితవాది పార్టీలమధ్య పోటీగా ఎంచరాదు. సిలోన్ ప్రజలకు, బ్రిటిష్ సామ్రాజ్యవాదప్రభుత్వానికి మధ్యపోరాటంగా ఎంచాలి," అని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ పోరాటాన్ని జయప్రదంగా కొనసాగించడానికి యునైటెడ్ నేషనలిస్టుపార్టీ, భారతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు కలిసి స్వతంత్రసంఘటన ఏర్పరచాలని సూచించింది.

బట్టల మిల్లులో కార్మికుల సమ్మె

తిరుచ్చూర్, జనవరి 29

తిరుచ్చూర్‌లోని శీరామ్ బట్టల మిల్లులోని కార్మికుల యూనియను మేనేజిమెంటుకు 14 రోజుల సమ్మె నోటీసునిచ్చింది. బోనసు కావాలనీ, అధిక జీతాలు కావాలనీ వారు కోరుతున్నారు.



పరిశుభ్రమైన ఫలహారాలకు
విశాల విశ్రాంతి సౌకర్యాలకు
రుచికరమైన భోజనానికి
నేతాజీరెస్టారెంట్
[illegible]రోడ్డు. బెజవాడ.

మిత్రరాజ్యసమితిపట్ల అమెరికా తృణీకారభావము

వాషింగ్టన్, జనవరి 28

"అటంబాంబు ఉత్పత్తిని నిషేధించాలన్నీ, ఇదివరకు తయారైనవాటిని ధ్వంసంచేయాలనీ ఎవరెలాంటి ఒత్తిడితెచ్చినా అమెరికా అంగీకరించదు. సమిష్టిభద్రతను గ్యారంటీ చేసే ఒక అంతర్జాతీయ యోగ్యమైన విధానం నిర్ణయించబడేంతవరకూ దానినిండి [illegible] అమెరికాకు నమ్మకం కలిగేవరకూ [illegible]" అని భద్రతాసంఘంలోనూ, అణుశక్తి [illegible]సంఘంలోనూ అమెరికా ప్రతినిధి అయిన వారెన్ ఆస్టిన్ ప్రకటించారు. అధ్యక్షుడు ట్రూమన్‌తో సంప్రదించిన తరువాతనే ఈ ప్రకటన చేశారు.

అటంబాంబు మొదలైన భయంకర ఆయుధాలను నిషేధిస్తూ, ఇప్పుడు తయారైవున్న వాటిని ధ్వంసంచేయాలని [illegible] ఒక అంతర్జాతీయ ఒడంబడిక [illegible] తయారు చేయాలని మిత్రరాజ్యసమితి మహాసభ మొన్న తీర్మానించింది. మిత్రరాజ్యసమితి నిర్ణయం చేసినంతమాత్రాన అమెరికా అటంబాంబులను వదులుకోదనీ, [illegible] ఇలా చేస్తుందనీ ఆస్టిన్ ప్రకటన భావం. సమిష్టిభద్రతకు గ్యారంటీ కావాలనడంలో అతని ఉద్దేశ్యం, అగ్రరాజ్య వీటోఅధికారం [illegible].

ఔరంగాబాద్‌మిల్లులో రెండవసారి సమ్మెలు

హైదరాబాదు, జనవరి 25

హైదరాబాదు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ [illegible] ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

సుమారు 70 రోజులనుండి ఔరంగాబాద్ బట్టలమిల్లులో సమ్మె [illegible]. లేబరు కమీషనరు [illegible] జనవరి 21, 22 తేదీల్లో [illegible], మిల్లు [illegible] గుర్తి సంప్రదించారు. [illegible] కార్మికుల ఈ క్రింది కోర్కెలు అంగీకరించబడినవి:

(1) రోజుకు 8 గంటలు పని.

(2) [illegible] అనవసరంగా [illegible].

(3) నెలకు 26 రోజులు పని.

20 మంది కార్మికులను మాత్రమే 15రోజులవరకు సస్పెండు చేయడానికి ఒప్పుకోవాలని అధికారులు కార్మికులను కోరారు.

పై వాటినిగుర్తి హామీఇచ్చిన తర్వాత కార్మికులు జనవరి 23వ తేదీన పనిలో ప్రవేశించారు. కాని, పై నిర్ణయాలకు వ్యతిరేకంగా మిల్లుయజమాని 400 మంది కార్మికులను పనిలోనుంచి తొలగించారు. వెంటనే మళ్ళీ కార్మికులందరూ పనులు మానివేసి సమ్మె ప్రారంభించారు. ఈవిషయం లేబరు కమీషనరుకు తెలుపబడింది.

కొల్హాపూర్ టీచర్ల సమ్మె ముగిసింది

కొల్హాపూర్, జనవరి 29

కొల్హాపూర్ సంస్థానంలోని 1300 మంది ప్రాథమికోపాధ్యాయులు 28 రోజులుగా చేస్తూవున్న సమ్మె నేడు విజయవంతంగా ముగిసింది. అధిక జీతాలు, కరువుభత్యం, గ్రేడ్లు, వారు కోరిన కోరికలన్నీ అధికారులు అంగీకరించారు. సమ్మెను బలపరచినందుకు ఉద్యోగాలనుంచి తొలగించబడిన ప్రొఫెసర్ [illegible], ప్రిన్సిపాల్ దేశాయిగార్లను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకొన్నారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE